జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 17, డిసెంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10

# ఎమ్మెల్యేను కలిసిన రావులపల్లి నూతన సర్పంచ్



## -సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానించిన ఎమ్మెల్యే యాదయ్య

**చేవెళ్ల డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామ నూతన సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ ఎమ్మెల్యే కాలే యాదయ్య ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గోటూరి రామచంద్రయ్య గౌడ్ విజయ కేతనం 4లో.

## శంషాబాద్, మణికొండ, మైలార్దేవుపల్లిలో

# డివిజన్లను పెంచాలి

- -జిహెచ్ఎంసి డివిజన్ల విభజనను పునరాలోచించాలి
- -మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి
- -జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో వార్డుల డీలిమిటేషన్ పై మాట్లాడిన తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) శంషాబాద్, మణికొండ ,మైలార్దేవుపల్లిలో డివిజన్లను పెంచాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో వార్డుల డీలిమిటేషన్ పై అభ్యంతరాలు మరియు సూచనలపై చర్చ జిహెచ్ఎంసి ప్రత్యేక సమావేశం మేయర్ అధ్యక్షతన మంగళవారం జిహెచ్ఎంసి కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా రాజేంద్ర నగర్ నియోజక వర్గని చూస్తే మూడు డివిజన్ లుగా చేశారు అన్నారు. నార్సింగి, బండ్లగూడ జాగిర్ లో మూడు డివిజన్ లుగా విభజించారన్నారు. మణికొండ మున్సిపాలిటీలో సుమారు లక్ష ఓట్లు ఉన్న ప్రాంతాలను 2 డివిజన్ లుగా విభజించారన్నారు. ఏదైతే మైలార్దేవుపల్లిలో ఉన్న గగన్ పహాడ్ గ్రామాన్ని రాజేంద్రనగర్ లో చేర్చడం జరిగింది. అదేవిధంగా మైలార్దేవుపల్లి డివిజన్లో ఉన్న ప్రేమవతిపేట్, భవాని కాలనీ రాజేంద్ర నగర్ లో చేర్చడం జరిగింది. శివరాంపల్లి ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీని వివరాలు 4లో..



## బోయినపల్లిలో పెరుగుతున్న మైనర్ డ్రైవింగ్‌లు

# రోడ్డు భద్రతకు ముప్పు

బోయినపల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి): భారతదేశంలో 18 సంవత్సరాల లోపు మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. ఇది రోడ్డు భద్రతకు తీవ్ర ప్రమాదకరం. అయినప్పటికీ, బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓల్డ్ బోయి నపల్లి ప్రాంతంలో ఇటీవల మైనర్ డ్రైవింగ్ ఘటనలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు వారు మోటార్ వాహనాలు నడపడం నిషేధం. అయితే, 16 సంవత్సరాలు నిండిన వారు 50 కంటే తక్కువ ఇంజిన్ సామర్థ్యం గల వాహనాలను మాత్రమే నడపడానికి అనుమతి ఉంది. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ పలువురు మైనర్లు ద్విచక్ర వాహనాలను వేగంగా నడుపుతూ రోడ్లపై తిరుగుతున్నారు. మైనర్ డ్రైవింగ్‌కు సంబంధించి పట్టుబడితే, మైనర్‌కు వాహనం ఇచ్చిన తల్లిదండ్రులు లేదా యజమానులకు రూ. 25,000 వరకు జరిమానా, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

## విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు

# ఘన నివాళులు



అమరవీరులకు గౌరవ వందనం చేస్తున్న త్రివిధ దళాల అధికారులు
విజయ్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సైనిక అధికారులు, సైనిక ఉద్యోగులు 7లో.

## ఇళ్ల దొంగతనాలకు పాల్పడిన

# ముగ్గురు అరెస్టు

-రూ.31 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాల స్వాధీనం

4లో.






## డిసెంబర్ 18 నుండి 31 వరకు

# కుష్టు వ్యాధి గుర్తింపు ఉద్యమం

ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసే విజయవంతం చేయాలి
-రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి

2 లో..

# ఢిల్లీలో 'ఆక్స్ లే ఫ్యూరిఫైడ్ వాటర్' అమ్మకాలు



**హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పేరు గాంచిన 'ఆక్స్ లే ఫ్యూరిఫైడ్ వాటర్' కంపెనీ ఢిల్లీలో కూడా తన అమ్మకాలను ప్రారంభించబోతునట్లు ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి.రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సుమారు 13 ఏళ్లుగా తెలంగాణలోని ప్రముఖ నగరాలు, పట్టణాల్లో అమ్మకాలు సాస్తున్న ఆక్వా ఫీన్ కంపెనీ ఆధ్వర్యంలో తయారయ్యే 'అక్స్ లే' వాటర్ బాటిల్స్ ను ఢిల్లీలో కూడా విక్రయించేందుకు ఢిల్లీకి చెందిన ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీ ఎం.డి మనిదీప్ సింగ్ తో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు.

# బోయినపల్లిలో పెరుగుతున్న మైనర్ డ్రైవింగ్‌లు రోడ్డు భద్రతకు ముప్పు



**బోయినపల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** భారతదేశంలో 18 సంవత్సరాల లోపు మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. ఇది రోడ్డు భద్రతకు తీవ్ర ప్రమాదకరం. అయినప్పటికీ, బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి ప్రాంతంలో ఇటీవల మైనర్ డ్రైవింగ్ ఘటనలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు వారు మోటార్ వాహనాలు నడపడం నిషేధం. అయితే, 16 సంవత్సరాలు నిండిన వారు 50%ష% కంటే తక్కువ ఇంజిన్ సామర్థ్యం గల వాహనాలను మాత్రమే నడపడానికి అనుమతి ఉంది. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ పలువురు మైనర్లు ద్విచక్ర వాహనాలను వేగంగా నడుపుతూ రోడ్లపై తిరుగుతున్నాం ు. మైనర్ డ్రైవింగ్‌కు సంబంధించి పట్టుబడితే, మైనర్‌కు వాహనం ఇచ్చిన తల్లిదండ్రులు లేదా యజమానులకు రూ.25,000 వరకు జరిమానా, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. అదేవిధంగా, సంబంధిత వాహన రిజిస్ట్రేషన్‌ను 12 నెలల పాటు రద్దు చేస్తారు. మైనర్ డ్రైవింగ్ కారణంగా ప్రమాదం జరిగితే, మరింత కఠిన చర్యలు తీసుకుంటారని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. అయినప్పటికీ, కొందరు తల్లిదండ్రులు ఇవన్నీ పట్టనట్లు వ్యవహరిస్తూ, తమ పిల్లలు స్కూల్‌కు వెళ్లేందుకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్కూల్‌కు వెళ్లే మైనర్లు వాహనాలను నిర్లక్ష్యంగా, వేగంగా నడపడంతో ఎదురుగా వస్తున్న వాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారని వాపోతున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే ప్రమాదాలు తప్పవని హెచ్చరిస్తున్న స్థానికులు, పోలీసులు వారానికి కనీసం ఒకసారి అయినా స్కూల్‌ల వద్ద ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టడంతో పాటు, వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేపై డివైడర్ను ఢీకొన్న కారు

**- డ్రైవర్ కు తీవ్రగాయాలు ఆస్పత్రికి తరలింపు**

**- ఎక్స్‌ప్రెస్‌వేపై భారీగా ట్రాఫిక్ జామ్**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)** అతి వేగంగా వెళుతున్న కారు ఒక్కసారిగా అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టిందిన ఘటన పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ వేపై చోటుచేసుకుంది. పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ పైఆరాంఘర్ నుండి మెహిదీపట్నం వైపు వెళ్తు న్న (%ూ 30ూ% 7836)కారు అదుపుతప్పి శివరాంపల్లి పిల్లర్ నెంబర్ 270 వద్ద డివైడర్ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. దీంతో పీవీ ఎక్స్ప్రెస్ వే పై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ ట్రా ఫిక్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ కా రు డ్రైవర్ను బయటకు తీసి, ఆస్పత్రికి తరలించారు. క్రేన్ సాయంతో కారును కూడా పక్కకు తీసి పోలీసులు ట్రాఫిక్ను క్లియర్ చేశారు. అయితే ప్రమాదానికి అతి వేగమే కార ణమని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో పామెన వార్డును అభివృద్ధి చేస్తా

**- పామెన గ్రామ మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి**

**- 30 లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన గోపాల్ రెడ్డి**

**చేవెళ్ల డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే సహకారంతో పామెన వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పామెన గ్రామ మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో మంజూరైన హెచ్ఎండిఏ నిధులు 30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామస్తులతో కలిసి గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పామెన వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇప్పటికే సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి మరువలేనిది అన్నారు. గ్రామాభివృద్ధి కొరకు ఎమ్మెల్యే సహకారంతో అధిక నిధులను మంజూరు చేయించుకొని చేవెళ్ల మున్సిపల్ లో పామెన వార్డును చేవెళ్ల ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, మాజీ సర్పంచ్ పూడూరి సత్తయ్య, ధవల్గారి శ్యామ్ రెడ్డి, బి విజయ్, బక్కరాములు



గౌండ్ల యాదయ్య, తుమ్మలపల్లి వినోద్ కుమార్ తోలుకట్ట మహేందర్ రెడ్డి, జంగయ్య, అక్లాపురం ప్రతాపరెడ్డి, బుచ్చయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో డివిజన్ల పునర్వ్యవస్థీకరణ లోపాలను సరిదిద్దాలి

**- స్థానికుల కోరిక మేరకు సరిహద్దులను హేతుబద్ధీకరించాలి**

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజ్ఞప్తి**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలో చేపట్టిన డివిజన్ల పునర్విభజన కారణంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఏర్పడిన అస్తవ్యస్తమైన సరిహద్దుల సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్లో జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గం లో కొత్తగా ఏర్పాటు అయిన జిహెచ్ఎంసి డివిజన్లో పై మాట్లాడారు. పునర్వ్యవస్థీకరణలో భాగంగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు లేవనెత్తిన ప్రధాన సమస్యలను ఆయన కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మైలార్దేవుపల్లి డివిజన్లో దాదాపు 90 వేల ఓట్లు ఉన్నాయని అన్నారు. ఇతర డివిజన్లతో పోల్చుకుంటే మైలార్దేవుపల్లి డివిజన్ 3 డివిజన్ గా ఏర్పడాలని అన్నారు. అలాగే నార్సింగి మున్సిపాలిటీని మూడు డివిజన్లుగా ఏర్పాటు చేశారని, మణికొండలో 80 వేల జనాభా ఉన్న చోట రెండు డివిజన్లకు మాత్రమే పరిమితం చేశారని, మూడు డివిజన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాజేంద్రనగర్ ఆనుకుని ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీని మూడు డివిజనల్గా విభజించి, అదే శంషాబాద్ లో 90 వేల జనాభా ఉన్న మున్సిపాలిటీలో రెండు డివిజన్లను మాత్రమే ఏర్పాటు చేయడం ఏమిటి అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీలో మూడు డివిజన్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ అసమపద్ధమైన డివిజన్ల ఒకసారి పున పరిశీలించి ప్రజాప్రతినిధుల సూచనలు, సలహాలు తీసుకొని డివిజన్లను ఏర్పాటు చేయాలని వాటిని పున పరిశీలించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కౌన్సిల్ సమావేశంలో డిమాండ్ చేశారు.

# డిసెంబర్ 18 నుండి 31 వరకు కుష్టు వ్యాధి గుర్తింపు ఉద్యమం

**ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసే విజయవంతం చేయాలి**

**-రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి**




**రాజేంద్రనగర్, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)** డిసెంబర్ 18 నుండి 31 వరకు కుష్టు వ్యాధి గుర్తింపు ఉద్యమం ఇంటింటి సర్వే కొనసాగుతుందని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి అన్నారు. మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, రంగారెడ్డి జిల్లా శివరాంపల్లిలోని రంగా రెడ్డి జిల్లా,కార్యాలయం లో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, కుష్టు వ్యాధి గుర్తింపు ఉద్యమం, ఎల్సిడిసి కార్యక్రమం పై జిల్లాలోని జిల్లా స్థాయి అధికారులు, వైద్యాధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమం డిసెంబర్ నెల 18 వ తేది నుండి 31 వ తేదీ వరకు జరుగుతుంది అని అన్నారు. ఈ రోజులలో ఆశ కార్యకర్తలు ఉదయం ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్లి అందరిని లేప్రసి వ్యాధి లక్షణాలకోసం పరీక్షలు చేస్తారని తెలిపారు. అనుమానం ఉన్నవారిని దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిస్తారని అన్నారు. ప్రతీ ఒక్కరు అంకిత భావంతో పనిచేసి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి, డా. పాపా రావు మాట్లాడుతూ, వ్యాధి వ్యాప్తి చెందే విధానం, లక్షణాలు, చికిత్స గురించి పూర్తి స్థాయిలో అవగాహన కలిపించారు. జిల్లా పారా మెడికల్ అధికారి శ్రీమతి సులోచన మాట్లాడుతూ, కుష్టు వ్యాధి గుర్తింపు ఉద్యమంలో ప్రతీ రోజు, సర్వే చేసే విధానం, రిపోర్టు తయారు చేసే పద్ధతి వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లాలోని వివిధ ప్రోగ్రాం అధికారులు, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు, వైద్యాధికారులు లేప్రసి సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- రానున్న ఎన్నికల్లో ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలు కైవసం చేసుకోవాలి**

**- తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి**

**- దేవుని ఎర్రవల్లి కాంగ్రెస్ వార్డు కమిటీ ఎన్నిక**







**చేవెళ్ల డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):** గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవాలని దానికోసం ఇప్పటినుంచి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వార్డులో ప్రజలందరికీ వివరించాలన్నారు.

**బిఆర్ఎస్ బిజెపి నుంచి కాంగ్రెస్ లో చేరికలు**

రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ బిజెపి పార్టీ నుంచి పత్తి రఘు హరిజన్ మల్లేష్ హరిజన్ రాములు చాకలి శ్రీనివాస్ రాఘవేందర్ రెడ్డి హరిజన్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

**దేవుని ఎర్రవల్లి కాంగ్రెస్ వార్డు కమిటీ ఎన్నిక**

దేవుని ఎర్రవల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా కావలి రాందాస్, ఉపాధ్యక్షునిగా హరిజన్ శివయ్య, కార్యదర్శి రాజేందర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షునిగా బస సత్యనారాయణ, కోఆర్డినేటర్ చాకలి రాములు మైనార్టీ అధ్యక్షునిగా ఎండి ఆజాద్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసన్నగారి మాణిక్య రెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, మాణిక్యం, బక్కయ్య సత్యనారాయణ, మాసన్నగారి సుధాకర్ రెడ్డి, పురుషోత్తం, చాకలి శ్రీను, మల్లేష్, విట్టలయ్య ప్రభు, గోవర్ధన్ దుర్గ, సత్యం, మల్లారెడ్డి, మల్లేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు లేఖకు స్పందించిన ప్రభుత్వం

**- ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణ**

**- ప్రభుత్వ నిర్ణయం ఏమ్మెల్యే నిజాయితీకి నిదర్శనం**




**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఐడీపీఎల్ భూములపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమాలకు, కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖకు ప్రభుత్వం స్పందించింది. ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించడాన్ని ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్వాగతించారు. విచారణ చేయాలని కోరడమే తన నిజాయితీకి నిదర్శనమన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో తనను రాజకీయంగా ఎదుర్కోలేక కబ్జాల పేరుతో ఆరోపణలు చేస్తున్న నాయకులు ఇప్పటికైనా వారి వద్ద ఆధారాలు ఉంటే ప్రభుత్వానికి ఇవ్వాలని, మీడియా సంస్థలు కూడా ఆరోపణలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఆధారాలను చూడాలని కోరారు. గతంలోనూ తాను సంబంధిత అధికారులకు, కలెక్టర్ కు కబ్జాలపై ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఐడీపీఎల్ భూములపై విచారణ జరపలేదని రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.

# పాపిరెడ్డి నగర్ లోని ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలి

**- పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** పాపిరెడ్డి నగర్ బస్తీలోగల ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ అన్నారు. మంగళవారం బస్తిబాట కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపి రెడ్డి నగర్ డి జి ఎస్ పి డి సి ఎల్ ఎలెక్ట్రిసిటీ అధికారులు డి ఈ జన ప్రియ, ఏ ఈ పీరు నాయక్ ల తో కలిసి పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుదు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాపిరెడ్డి నగర్ లోని పలు వీధులలో స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ లను పరిశీలించారు. ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ కంచె, కేబులింగ్ వంటి వాటిని గుర్తించి సమస్యలను వెంటనే పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచె లేకుంటే తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్మేనులు తులసీ రామ్, మణికంఠ లతో పాటు సీనియర్ నాయకులు వావిల్ల బుగ్గయ్య, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, శ్రీకాంత్, రాములు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమన్వయకర్తగా గొల్ల జాన్ నియామకం



**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, తెలంగాణ క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థ చైర్మన్ దీపక్ జాన్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ను అసెంబ్లీ సమన్వయకర్తగా నియమించారు. ఈ సందర్భంగాగొల్ల జాన్ మాట్లా డుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు నమ్మకాన్ని మమ్ము కాకుండా తన వంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు చేశానని, ఒక బలమైన విద్యార్థి నాయకుడు నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకుడిగా నిలిచానని అన్నారు.

# బిజెపి మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు నివాసంలో షార్ట్ సర్క్యూట్

## సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో కెపిహెచ్బి డివిజన్ పరిధిలో నివాసం ఉంటున్న మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు రేవతి నివాసంలో సోమవారం సాయంత్రం తీవ్రంగా అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని సామాగ్రి, తినుబండారాలు పూర్తిగా కాలిపోయి ఆమె కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురైంది. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కెపిహెచ్బి డివిజన్ నాయకులతో కలిసి మంగళవారం రేవతి నివాసానికి వెళ్లి సంఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకుని ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్యపడవద్దని, ఈ కష్ట సమయంలో పార్టీ తరఫున, వ్యక్తిగతంగా తామందరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అవసరమైన సహాయాన్ని అందించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి నాయకులు దేశబత్తుల సుధ, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, సీనియర్ నాయకులు తూము శైలేష్, సూరిబాబు, మహేందర్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలలో స్వాతి బాబు అఖండ ఘనవిజయం

**- గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకెళ్తా**

**- గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన నూతన సర్పంచ్ స్వాతి బాబు**



**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)** :సిద్దిపేట నియోజకవర్గం, నంగునూరు మం డలం నర్మెట గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన స్వాతి బాబు ఘన విజయం సాధించారు. డిసెంబర్ 14 న జరిగిన రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పై 412 ఓట్ల మెజార్టీతో అఖండ విజయాన్ని సాధించారు. గ్రామ ఉప సర్పంచ్ గా కూచన్ విక్రమ్ ను వార్డ్ మెంబర్ల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వాతి బాబు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తానని అన్నారు. ప్రజల మధ్యలో ఉంటూ గ్రామ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. అందరితో కలిసి సిద్దిపేట జిల్లా లో నర్మెట్ట గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దానని అన్నారు. నాపై నమ్మకంతో నాకు ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మమ్మల్ని గెలిపించిన గ్రామ ప్రజలందరికీ, బిఆర్ఎస్ పార్టీ పెద్దలకు పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కారు దిగిన మాజీ ఎంపిటిసి ఎల్లయ్య

### - ఎమ్మెల్యే యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**చేవెళ్ల డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి గోపని ఎల్లయ్య కారు దిగారు. ఇటీవల స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన న్యాలట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందిన మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య మంగళవారం తన 20 మంది అనుచరులతో బిఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కాలే యాదయ్య పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు.

## ఎమ్మెల్యేను కలిసిన రావులపల్లి నూతన సర్పంచ్

### -సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానించిన ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామ నూతన సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ ఎమ్మెల్యే కాలే యాదయ్య ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గోటూరి రామచంద్రయ్య గౌడ్ విజయ కేతనం ఎగురవేశారు. మంగళవారం రావులపల్లి సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య ఉప సర్పంచ్ అనూష అంజన్ కుమార్ వార్డు సభ్యులతో కలిసి ఎమ్మెల్యేను కలిశారు. నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఎమ్మె ల్యే శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. గ్రామంలో సుపరిపాలన అందించాలని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కొరకు అందరి సహకారంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, వార్డు సభ్యులు మల్లీశ్వరి హనుమంత్ కౌకుంట్ల జ్యోతి వెంకటేష్ కుమ్మరి గోపాల్ మాజీ ఉపసర్పంచ్ నాగిరెడ్డి ప్రకాష్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు హనుమంతు రెడ్డి కావలి సత్యనారాయణ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### బస్తేపూర్ సర్పంచ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



**చేవెళ్ల డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బస్తేపూర్ గ్రామంలో



బిజెపి బలపరిచిన అభ్యర్థి లక్ష్మీ సర్పంచ్ గా గెలుపొందిన తరుణం లో సర్పంచ్, వార్డు సభ్యులను బిజెపి నేత చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, యువ నేత డాక్టర్ వైభవ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శేఖర్ రెడ్డి, మిట్టు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శంషాబాద్, మణికొండ, మైలార్దేవుపల్లిలో డివిజన్లను పెంచాలి

### - జిహెచ్ఎంసి డివిజన్ల విభజనను పునరాలోచించాలి
### -మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి
### - జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో వార్డుల డీలిమిటేషన్ పై మాట్లాడిన తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)** శంషాబాద్, మణికొండ,మైలార్దేవుపల్లిలో డివిజన్లను పెంచాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో వార్డుల డీలిమిటేషన్ పై అభ్యంతరాలు మరియు సూచనలపై చర్చ జిహెచ్ఎంసి ప్రత్యేక సమావేశం మేయర్ అధ్యక్షతన మంగళవారం జిహెచ్ఎంసి కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా రాజేంద్ర నగర్ నియోజక వర్గని చూస్తే మూడు డివిజన్ లుగా చేశారు అన్నారు. నార్సింగి, బండ్లగూడ జాగిర్ లో మూడు డివిజన్ లుగా విభజించారన్నారు. మణికొండ మున్సిపాలిటీలో సుమారు లక్ష ఓట్లు ఉన్న ప్రాంతాలను 2 డివిజన్ లుగా విభజించారన్నారు. ఏదైతే మైలార్దేవుపల్లిలో ఉన్న గగన్ పహాడ్ గ్రామాన్ని రాజేంద్రనగర్ లో చేర్చడం జరిగింది. అదేవిధంగా మైలార్దేవుపల్లి డివిజన్లో ఉన్న ప్రేమవతి పేట్, భవాని కాలనీ రాజేంద్ర నగర్ లో చేర్చడం జరిగింది. శివరాంపల్లి ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీని 2 డివిజన్లు కాకుండు 3 డివిజన్లు చేయాలనీ మేయర్ ను కోరడం జరిగిందన్నారు. నార్సింగిలో వచ్చిన డివిజన్లో కేవలం 15,000 ఓట్ల కంటే ఎక్కువ రావడం లేదు. అదే విధంగా ఇదైతే శంషాబాద్, కొత్వాల్ గూడ అందులో ఒక్క డివిజన్లో దాదాపు 40 నుంచి 50 వేల ఓట్లు అవుతా ఉన్నాయన్నారు. మేయర్ దృష్టికి శంషాబాద్ ని దాదాపు మూడు డివిజన్ లాగా విభజించితేనే బాగుంటుందని తన అభి ప్రాయాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా మణికొండ, అల్కాపూర్ రెండు డివిజన్లోని చూసే దాదాపుగా 40 నుంచి 50 వేల ఓట్లు అవుతుంది అన్నారు. దాన్ని కూడా మరో డివిజన్ పెంచాలని మేయర్ ను కోరారు. శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ డివిజన్ లో చేర్చడం ఆ ప్రాంతానికి తీవ్ర అన్యాయం అని అన్నారు. సరియైన ప్రణాళిక వేసి అందరికీ న్యాయం జరిగే విధంగా పునర్విభజన చేయాలని వీటిపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని మరొక మేయర్ కు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పడకల్ గ్రామ నూతన సర్పంచ్



**– తలకొండపల్లి డిసెంబరు16 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి పోటీ చేసి విజయం సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాదులోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పడకల్ నూతన సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సర్పంచిగా గెలుపొందిన డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మరియు వార్డు సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలును స్వీకరించి పడకల్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు వేసి ఆశీర్వదించిన ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి వెంకట్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,మాజి ఎంపీటీసీ సిల్వేరి నర్సమ్మ,వార్డు సభ్యులు శివగల రమేష్,బర్ల మల్లేష్,తూల పద్మ,లట్టుపల్లి వసంత,అబ్దుల్ వాజిద్,రాధిక,నరసింహ,మారియా గ్రామ నాయకులు మురళి,యాదయ్య,జాంగిర్, బషీర్,గౌస్,రాములు,ం ామస్వామి,నరసింప ా,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్ల దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు అరెస్టు

### -రూ.31 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాల స్వాధీనం



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ ఉత్తర మండల పరిధిలోని కారా?నా, బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధుల్లో ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుండి సుమారు రూ. 31 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ వెల్లడించారు. బోయిన్‌పల్లికి చెందిన శ్రీధర్ అనే ఆభరణాల వ్యాపారి ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తున్న మాధవి, ఆమె భర్త కృష్ణయ్యలు పక్కా ప్రణాళికతో పలు దఫాలుగా బంగారు ఆభరణాలు, బిస్కెట్లను దొంగతనం చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దొంగతనం చేసిన బంగారాన్ని కరిగించి విక్రయిస్తున్న సమయంలో వారిని పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. మరొక ఘటనలో మచ్చ బొల్లారం ప్రాంతానికి చెందిన సింధు అనే మహిళ ఇళ్లలో పనిమనిషిగా పనిచేస్తూ బంగారు ఆభరణాలను అపహరించినట్లు డీసీపీ తెలిపారు. బొల్లారం నివాసి సుజాత అనే మహిళ తన ఇంటి అల్మారాలో ఉన్న 15 తులాల బంగారం, 100 తులాల వెండి ఆభరణాలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణలో పనిమనిషి సింధు దొంగతనానికి పాల్పడినట్లు తేలింది. ఈ కేసులో ఆమెను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు ఇళ్లలో పని మనుషులను నియమించే ముందు వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలని, కాలానుగుణంగా విలువైన వస్తువులను తనిఖీ చేసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ సూచించారు.



# అతి గతి లేని వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు

## -పనులు ప్రారంభించకుంటే రిలే నిరాహార దీక్షలు కాదు ఆమరణ నిరాహార దీక్ష చేస్తా

## -చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



**చేవెళ్ల డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులలో అతిగతి లేదని పనులను వెంటనే ప్రారంభించాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ... చేవెళ్లకు 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు విడుదల అయ్యి రెండు సంవత్సరాలు కావస్తున్న ఒక్క సెంటు కూడా పని జరగలేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టామని అదే రోజున చేవెళ్ల ఎమ్మెల్యే స్థలం చూయించానని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి పనులు చేయకపోవడం ఏంటని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. వెంటనే 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ప్రారంభించాలని లేకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ రాస్తారోకాలు రిలే నిరాహార దీక్షలు చేస్తామని అయినా ఎమ్మెల్యే స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి వెనుకాడనని కేఎస్ రత్నం అన్నారు. వెంటనే వంద పడకల ఆసుపత్రి పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, వెంకట్ రెడ్డి, శర్వలింగం, జై శంకర్, ఇంద్రసేనారెడ్డి, పత్తి సత్యనారాయణ, అశోక్, శ్రీనివాస్, పాగా వెంకటేష్, తిరుపతి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అభిషేక రెడ్డి రాజు మహేందర్ రెడ్డి, గణేష్, మిట్టు, శివ తదితరులు పాల్గొన్నారు.

# సర్ సి.వి రామన్ అంతర్జాతీయ ఒలింపియాడ్ టాలెంట్ పరీక్ష...



**ఖైరతాబాద్,డిసెంబర్16(ప్రజాజ్యోతి) :** సుచిరిండియా ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన సర్ సివి రామన్ ఒలంపియాడ్ పేరుతో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు గల విద్యార్థులకు పరీక్ష నిర్వహించినాట్లు నిర్వాహకులు తెలిపారు. భారత్ లోని దాదాపు 730 కేంద్రాల నుంచి 90 వేల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ఇందులో ముందు వరుసలో నిలిచిన విద్యార్థులకు యంగ్ జీనియస్ అవార్డులను ఫిబ్రవరి 3న రవీంద్రభారతిలో అందించనున్నట్లు సుచిరిండియా సంస్థ వ్యవస్థాపకులు లయన్ డాక్టర్ వై. కిరణ్ తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని, సృజనాత్మకతను వెలికి తీసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు వారిని సిద్ధం చేసే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు సుచిరిండియా ఫౌండేషన్ సర్ సి. వి రామన్ ఒలింపియాడ్ పరీక్షలను గత 30 ఏళ్లుగా ప్రతి ఏటా నిర్వహిస్తోందన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి గోల్డ్ మెడల్స్, మెమెంటోలు, నగదు పురస్కారాలు, సర్టిఫికేట్లు అందిస్తామన్నారు. సుచిరిండియా ఫౌండేషన్ తరపున నిర్వహించిన సర్ సి. వి రామన్ ఒలింపియాడ్ పరీక్షకు హైజరైన విద్యార్థులందరికీ, పరీక్షకు విద్యార్థులను తీసుకొచ్చిన విద్యా సంస్థలకు ఫౌండేషన్ చైర్మన్ లయన్ డాక్టర్ వై. కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ర్యాంకు సాధించి, గోల్డ్ మెడల్స్ పొందే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మొయినాబాద్ మండల సర్పంచ్ ఉప సర్పంచ్ లకు ఘనంగా సన్మానం

## -హిమత్ నగర్ చౌరస్తాలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు

## -ఏ.కే గ్రూప్ రియల్ ఎస్టేట్, చేర్మెన్ యండి అన్వార్ ఖాన్ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు



**మొయినాబాద్: డిసెంబర్ 16(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం స్థానిక సంస్థల రెండో విడత నూతనంగా గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లను ఏకే గ్రూప్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం.. ఈ సందర్భంగా ఏ కే గ్రూప్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం బేగరి

ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ మొయినాబాద్ మండల పరిధిలో వివిధ గ్రామాలలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామాలు అభివృద్ధి కావాలంటే గ్రామానికి ప్రజాప్రతితులు సర్పంచ్ ఉప సర్పంచ్లు ఉండాలని గ్రామాలు అభివృద్ధి కావాలంటే సర్పంచ్ ఉండాలి గ్రామాల్లో ప్రథమ పౌరుడు సర్పంచ్ అన్నారు అలాంటి సర్పంచ్ లను మానవతా దృకృథంతో మర్యాదపూర్వకంగా, నాగిరెడ్డి గూడ సర్పంచ్ కిసారి పద్మ సంజీవ రెడ్డి బాకారం జాగీర్ సర్పంచ్ ఎలాగని వెంకటేష్ గౌడ్ కాసింబౌలి, సర్పంచ్ మాడి రాజేందర్ రెడ్డి,అంద్దా పూర్ సర్పంచ్ మద్యపాగ కృష్ణ, శ్రీరామ్ నగర, సర్పంచ్ ఏర్పుల గీత మహేపాల్ కనకామామిడి,సర్పంచ్ అంతి రెడ్డి గారి శ్రీదివ్య మురళీధర్ రెడ్డి, కోల్కట సర్పంచ్ మొంద్ర రజిత రవీందర్, నక్కలపల్లి, సర్పంచ్ మంగళవారం యాదయ్య, అప్పారెడ్డి సర్పంచ్ కుప్పి పద్మ అశోక్ గౌడ్, ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి మొహీన్, గోల్కొండ షకిల్ భాయ్,ఎండి నూర్ భాయ్,మాల స్వామి,మాల రాజు,చాకలి వినోద్ కుమార్,కరగోళ్ల యాద గిరి యాదవ్,సంపత్ కుమార్, కృష్ణ యాదవ్ దాసు, మంగలి శివ, ఎండి ఇబ్రహీం, ఎండి అజీమ్, అజిత్,ఎండి ఇన్యత్, రాపిక్ భాయ్, యాహియ్ భాయ్, మమ్మద్ ఎన్యోరీస్, సోయల్ ఖాన్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు,

# హెచ్ఎఎల్ కాలనీ పార్క్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జిహెచ్ఎంసీ ఏ.ఈ ఆశ పిల్లల ఆట పరికరాలు, ఓపెన్ జిమ్ మరమ్మతులకు చర్యలు




**బోయిన్‌పల్లి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి పరిధిలోని హెచ్ఎఎల్ కాలనీ పార్క్‌లో పిల్లల ఆట పరికరాల ఏర్పాటు, ఓపెన్ జిమ్ మరమ్మతుల పనుల కోసం జిహెచ్ఎంసీ ఏఈ ఆశ కాంట్రాక్టర్‌తో కలిసి మంగళవారం పార్క్‌ను సందర్శించారు. ఈ పరిశీలన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆదేశాల మేరకు నిర్వహించబడింది. ఈ సందర్భంగా పార్క్‌లో ఉన్న సౌకర్యాలను పరిశీలించిన ఏఈ ఆశ, చిన్నారుల కోసం కొత్త ఆట పరికరాలు ఏర్పాటు చేయడం, ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మతులు త్వరితగతిన చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పార్క్ అభివృద్ధి పనులు పూర్తి చేయడం ద్వారా కాలనీ వాసులకు మెరుగైన వినోద, ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ ,బిఆర్ఎస్ నాయకులు కనకదాస్, రాంబాబు, హెచ్ఎఎల్ కాలనీ సభ్యులు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు ఘన సన్మానం





**తలకొండపల్లి డిసెంబరు16 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం,ఆమనగల్ మండలంలోని చింతలపల్లి గ్రామాలలో పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలలో నిలిచి విజయం సాధించారు. ఈ సందర్భంగా చెన్నారం నూతన సర్పంచిగా రాత్లావత్ రజిత రాజు,చింతలపల్లిలో మరోసారి నూతనంగా సర్పంచిగా విజయం సాధించిన కొప్పు యాదయ్యలను తలకొండపల్లి మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,పడకల్ మాజీ ఎంపిటిసి రమేష్,తలకొండపల్లి పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పెరుమండ్ల జంగయ్యలు కలిసి మంగళవారం నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించడంతో అందరికీ మీరు ఆదర్శంగా నిలుచున్నరన్నారు. గ్రామ అభివృద్ధి కోసం మరోసారి పట్టం కట్టిన చింతలపల్లి గ్రామస్థులకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,బాలు,తూర్పు శ్రీను,జీవన్ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సోదరులను కలిసిన గుజ్జుల మహేష్



**తలకొండపల్లి డిసెంబరు16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి యొక్క సోదరులు ఎనుముల జగదీశ్వర్ రెడ్డి,కృష్ణ రెడ్డిలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసారు. అనంతరం శాలువాతో సన్మానించి పుష్పం గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తలకొండపల్లి మండల అభివృద్ధి కోసం గ్రామాలలో వితంతువు,వికలాంగుల పించను కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ముఖ్యమంత్రి సోదరులు సానుకూలంగా స్పందించారు. అనంతరం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. చీపునుంతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గుజ్జల లక్మమ్మ ఆశన్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీలో నిలిచి విజయం సాధించిన వివరాలు ఎమ్మెల్యేకు గుజ్జల మహేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మిత్ర మండలి రాష్ట్ర అధ్యక్షులు అసిఫ్ అలి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్రాజు రెడ్డి,మాజీ సర్పంచ్‌లు బండి రఘుపతి,కాడమోని శ్రీశైలం,తిరుపతి ముదిరాజ్,మల్లేష్,నరేష్ తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థి తరపు వ్యక్తిపై దాడి

## -కేసు నమోదు 13 మంది బైండోవర్




**చేవెళ్ల డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం సింగప్పగూడ గ్రామంలో రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో ఘర్షణ జరిగింది. ఓటమి చెందిన అభ్యర్థి కి సంబంధించిన వ్యక్తులు గెలిచిన అభ్యర్థి తరపు వ్యక్తిని కోపంతో కొట్టిన కారణంగా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అట్టి కేసులో ఆలీ హస్నన్, ములుగు ప్రమోద్ రెడ్డి మహమ్మద్ అర్షద్ మహమ్మద్ ఆదిల్ మహమ్మద్ ఫిరోజ్ మహమ్మద్ అద్నాన్ మహమ్మద్ సల్మాన్ మహమ్మద్ అస్లాం, మహమ్మద్ అరిఫ్, మహమ్మద్ జాఫర్ పాషా, ములుగు రవి, కిరణ్ రెడ్డి, మహమ్మద్ సుమేర్ 13 మందిపై కేసు నమోదు చేసి మంగళవారం చేవెళ్ల ఎమ్మార్వో ముందు ఐదు లక్షలకు బైండోవర్ చేశారు.

# జయప్రకాష్ నగర్ కాలనీకి ఆర్టీసీ బస్సు సౌకర్యం

## -జయ ప్రకాష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కృషితో అందుబాటులోకి బస్ సర్వీస్

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని జయప్రకాష్ నగర్ కాలనీకి బస్సు సౌకర్యం లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ ఇబ్బందులను జయప్రకాష్ నగర్ కాలనీకి నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సముద్రాల సుధాకర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. గతంలో తమ కాలనీకి బస్సు సౌకర్యం ఉండేదని కుంట్లూరు జయప్రకాష్ నగర్ కాలనీ మీదుగా రాజీవ్ గృహకల్ప వరకు ఆర్టీసీ బస్సు రాకపోకలు కొనసాగించేదని, కరోనా మహమ్మారి తరువాత ఆ సర్వీసును నిలిపివేయడం జరిగిందని కాలనీవాసుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బస్సు సర్వీసు పునరుద్ధరించాలంటూ జయప్రకాష్ నగర్ కాలనీ అధ్యక్షుడు సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో హయత్ నగర్ ఆర్టీసీ డిపో 1మేనేజర్ కు గతంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ అధికారులు మంగళవారం జయప్రకాష్ నగర్ కుంట్లూరు నుండి అఫ్జల్గంజ్ కు ఉదయం 8 ఉదయం 8:10 గంటల పది నిమిషాలు, సాయంత్రం 5:25 నిమిషాలకు, అఫ్జల్గంజ్ నుండి జయప్రకాష్ నగర్ కు సాయంత్రం 4:35 నిమిషాలకు, ఎల్బీనగర్ నుండి జయప్రకాష్ నగర్ కు సాయంత్రం 5:15 నిమిషాలకు బస్సు సౌకర్యం ఉంటుందని జయప్రకాష్ నగర్ కాలనీ అధ్యక్షుడు సముద్రాల సుధాకర్ తెలిపారు. జయప్రకాష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల సందర్భంగా జయప్రకాశ్ నగర్ కాలనీకి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తానని నాడు వాగ్దానం చేయడం



జరిగిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి వాగ్దానాన్ని నెరవేర్చడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి బస్సు సర్వీసును ప్రారంభించడం జరిగిందని, నూతన బస్ సర్వీస్ సేవలకు సహకరించిన హయత్ నగర్ ఆర్టీసీ అధికారులకు సముద్రాల సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో బండ్లగూడ బస్ డిపో నుండి మరికొన్ని బస్సు సర్వీసులు త్వరలో ప్రారంభం కానున్నాయని ఆయన ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, డాక్టర్ కిరణ్, సయ్యద్ బాషా, హాజర సయ్యద్, అంబదాస్ శ్రీను, రవీందర్ రెడ్డి, సత్తెమ్మ, కల్పనా రెడ్డి, రామేశ్వరమ్మ, రాజేశ్వరి, ఇస్మాయిల్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## జయప్రకాష్ నగర్ కు నూతన బస్ సర్వీస్ ప్రారంభించిన గ్యారాల శ్రీనివాస్ గౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ ఆర్టీసీ బస్ డిపో 1 నుండి నూతనంగా కుంట్లూరు మీదుగా జయప్రకాష్ నగర్ కు నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని రోజుల నుండి బస్సు సౌకర్యం లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని నేటితో ఆ సమస్యకు చెక్ పడిందన్నారు. ఈ అవకాశాన్ని కాలనీలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉదయం సాయంత్రం వేళల్లో జయప్రకాష్ నగర్ కాలనీ నుండి అఫ్జల్గంజ్ కు సాయంత్రం వేళల్లో అఫ్జల్గంజ్ నుండి జయప్రకాష్ నగర్ కాలనీ కి ఆర్టీసీ బస్సు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## వార్డు సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన

### - బాపూజీనగర్, ధనలక్ష్మి, వనిత కాలనీల్లో పర్యటించిన ఇంజనీర్ రాజేశ్వర్
### - గుంతలమయంగా మారిన అంతర్గత రోడ్లను పరిశీలిస్తున్న జంపన్ ప్రతాప్



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఒకటవ వార్డు ఇంజనీర్ అధికారి రాజేశ్వర్ బాపూజీనగర్, ధనలక్ష్మి కాలనీ, వనిత కాలనీ ప్రాంతాల్లో మంగళవారం పర్యటించి స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గుంతలమయంగా మారిన అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, మ్యానహోల్స్ ఏర్పాటు, ఇతర మౌలిక వసతుల లోపాలను స్థానికు లను అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యలపై సమగ్ర నివేదిక రూపొం దించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఇంజనీర్ రాజేశ్వర్ స్థానికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్య కమంలో జేపీ యూత్ అసోసియేషన్ సభ్యులు ఇంజనీర్ రాజేశ్వర్ వెంట ఉండి సహకరించారు. అలాగే అజిత్ కళ్యాణ్, శ్రీకాంత్, శశి, రామరావు, మెట్ల శేఖర్, పాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి ఉపాధ్యక్షుని కలిసిన న్యాలట గ్రామ సర్పంచ్



**చేవెళ్ల డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):** న్యాలట గ్రామ సర్పంచిగా గెలుపొందిన బుచ్చయ్య వార్డు సభ్యులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగి రెడ్డి మాజీ చేవెళ్ల సర్పంచ్ శైలజ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్ వార్డు సభ్యులను ఆగిరెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, గ్రామాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# ధనుర్మాసం విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమైన మాసం

## ధనుర్మాస మహోత్సవాల్లో పాల్గొన్న జంపన ప్రతాప్

### జంపన ప్రతాప్‌ను శాలువాతో సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



**బోయినపల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** ధనుర్మాసం విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమైన మాసమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయినపల్లి న్యూ సిటీ కాలనీలోని మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన సేవకాలం, ఆరగింపు, మంగళ శాసనం, గోదాదేవి అమ్మవారికి అభిషేకం తదితర పూజా కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ధనుర్మాసంలో ఆండాళమ్మ పూజ, తిరుప్పావై పఠనం, గోదా కళ్యాణం వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడం భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, సౌభాగ్యాలను ప్రసాదిస్తాయని తెలిపారు. భక్తిశ్రద్ధలతో ఈ మాసాన్ని ఆచరించడం ద్వారా విష్ణుకృప లభిస్తుందని అన్నారు. కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జంపన ప్రతాప్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ పూజా కార్యక్రమంలో శానిటేషన్ విభాగం దాఫేధార్ రామకృష్ణ కుమార్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మణ్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా సనాతన ధర్మాన్ని కాపాడుదాం: చింతకింది గోవర్ధన్ గౌడ్



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** రాజకీయాలకతీతంగా హిందువులందరూ సనాతన ధర్మాన్ని కాపాడటంలో కంకణ బద్దులు అవ్వాలని బిజెపి సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్ పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల పేట గ్రామ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన కొయ్యల వినోద రాజా గౌడ్, గ్రామ వార్డ్ మెంబర్లు గురువారం శేరిలింగంపల్లిలోని చింతకింది గోవర్ధన్ గౌడ్ నివాసానికి విచ్చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గట్టి పోటీలోను రాజా గౌడ్ బృందం భారీ మెజారిటీతో గెలవడం అభినందనీయమని అన్నారు. గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అందరు కలసి కట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి పరచడంతో పాటు హిందూధర్మాన్ని కాపాడాలని సూచించారు. అనంతరం రాజాగౌడ్ తో పాటు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలను ఘనంగా సన్మానించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలసి అల్పాహారం సేవించారు.

## అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్‌పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని బాలంరాయి అన్ననగర్ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం క్లాసిక్ గార్డెన్స్‌లో గురుస్వాములు మద్దెల యాదగిరి, పరమాళ్ళ వెంకటేష్ నేతృత్వంలో 35వ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహా పడి పూజా కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ పూజలో బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు ఈ మహా పడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.



# అంగన్వాడీ కేంద్రంకు ప్రహరీ గోడతో నూతన భవనం నిర్మాణం చేయాలి:

### -కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్‌పేట్ డివిజన్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)**:హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ డివిజన్, సాయి నగర్ బస్తీ లోనీ అంగన్వాడీ కేంద్రంను సందర్శించి వివిధ సమస్యల వివరాలను సేకరించడం జరిగింది,ఈ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ....సాయినగర్ బస్తీలో అంగన్వాడీ కేంద్రంను కిర్బీ షీట్లతో రూమ్ ఏర్పాటు చేసి వదిలేశారు, కరెంట్ వసతి లేక ఎండ వేడికి ఉబ్బరంతో చిన్న పిల్లలు ఇబ్బంది పడుతున్నారు, వాష్ రూమ్ లేవు , అంగన్వాడీ కేంద్రం ముందర మస్కా కుంట చెరువు ఉండడం, ప్రహరీ గోడ లేక పోవడం ప్రమాదకరంగా ఉన్నది, మస్కా కుంట చెరువు మొత్తం చెత్త , బురదతో ఆ ప్రాంతం దుర్వాసనతో ఉన్నది, చెరువు వద్ద పరిశుభ్రత పాటించకపోవడం,అక్కడ కనీస వసతులు లేక చాలా ఇబ్బందిగా ఉంటున్నారు, కావున అంగన్వాడీ కేంద్రం ఉన్న స్థలాన్ని ప్రభుత్వం ప్రహరీ గోడతో నూతన భవనం నిర్మించాలని, స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలి అని అన్నారు,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, డివిజన్ బీజేపీ కార్యదర్శి సుబ్బారావు,డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్,డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు,బీజేపీ నాయకులు శ్రీకాంత్,కార్తీక్,లోకేష్,నిఖిల్, నాగరాజు,స్థానిక బస్తీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రత్యర్థులను చిత్తు చేసిన అన్న చెల్లెలు





**శేరిలింగంపల్లి,డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)**: సంకేపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజల తీర్పుతో ప్రత్యర్థులను చిత్తుచేసి, ఘన విజయం సాధించిన అన్న చెల్లెలు మరోసారి తమ సత్తా చాటుకున్నారు. 5వ వార్డు నుంచి ఉప్పరి రవీందర్ సాగర్, 6వ వార్డు నుంచి ఉప్పరి లావణ్య శ్రీనివాస్ సాగర్ఉప సర్పంచులుగా ఘనంగా విజయం సాధించడం గ్రామ రాజకీయాల్లో సంచలనంగా మారింది. అబద్ధపు ప్రచారాలు, అడ్డంకులు ఏమాత్రం ప్రభావం చూపలేకపోయాయి. ప్రజల నమ్మకం, గ్రామ అభివృద్ధిపై ఉన్న నిబద్ధతే ఈ విజయంలో కీలక పాత్ర పోషించింది. వార్డు వార్డు ప్రజల మద్దతుతో, స్పష్టమైన మెజారిటీతో ప్రత్యర్థులకు రాజకీయ గుణపాఠం చెప్పారని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఈ విజయం వ్యక్తిగతం కాదు ఇది సంకేపల్లి ప్రజల గెలుపు. గ్రామ ఐక్యతకు, నిజాయితీకి, అభివృద్ధి రాజకీయాలకు ప్రజలు వేసిన ఓటుగా ఈ ఫలితాన్ని విశ్లేషిస్తున్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను మరింత నిజాయితీగా నిర్వర్తిస్తూ, సంకేపల్లిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్న చెల్లెలు స్పష్టం చేశారు.

# మంఖల్ గ్రామాన్ని జిహెచ్ఎంసి 67వ డివిజన్ పేరు ప్రకటించాలి

### - జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ కి వినతి పత్రం

### అందజేసిన మంఖల్ గ్రామ కాంగ్రెస్ బీజేపీ పార్టీ నాయకులు



**మహేశ్వరం, డిసెంబర్ 16,(ప్రజా జ్యోతి)** చరిత్ర కలిగిన మంఖల్ నే జిహెచ్ఎంసి 67వ డివిజన్ పేరు ప్రకటించాలని జిహెచ్ఎంసి హైదరాబాద్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ కిమంఖల్ గ్రామ కాంగ్రెస్,బీజేపీ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. రంగారెడ్డి రంగారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం మంఖాల్ గ్రామ పంచాయతీకి ముఖ్యమైన చారిత్రక సాంస్కృతిక గుర్తింపు ఉంది. ఈ ప్రాంతం చరిత్ర కలిగిన ప్రాంతం ఒకప్పుడు మంఖల్ గ్రామపంచాయతీ కింద తుక్కుగూడ,ఇమామ్ కూడా ఉండే అప్పుడు టిఆర్ఎస్ గ్రామపంచాయతీ నుండి మున్సిపల్ చేసినప్పుడు మంఖల్ గ్రామాన్ని అన్యాయం చేశారని మళ్లీ ఇప్పుడు అదే విధంగా అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం 12,000 ఎకరాలకు పైగా రెవెన్యూ భూమిని కలిగిన చరిత్ర ఉంది, ఇది చారిత్రాత్మకంగా మంఖాల్ కింద నమోదు చేయబడింది. ఇంకా, 100 సంవత్సరాలకు పైగా జరుపుకునే ప్రధాన సాంస్కృతిక కార్యక్రమం అయిన మహంకాళి బోనాల పండుగను సాంప్రదాయకంగా ఇమ్మాంగూడ, తుక్కుగూడ, హర్షగూడ, బాసగూడ, జండామరి గ్రామాలు మంఖాల్ "బ్యానర్ కింద సంయుక్తంగా నిర్వహిస్తారు. ఈ దీర్ఘకాల చారిత్రక వారసత్వం సాంస్కృతిక ఐక్యతను దృష్టిలో ఉంచుకుని, 67వ డివిజన్‌కు సంబంధించిన అన్ని సంబంధిత రికార్డులు, మ్యాప్‌లు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ డిస్‌ప్లేలలో "మంఖల్" అనే సరైన పేరును కలిగి ఉందని చారిత్రాత్మకంగా ఖచ్చితమైన పేరును వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ డైరెక్టర్ శివగళ్ల యాదయ్య, రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మణికొండ నర్సింగ్ రాజ్, మాజీ కౌన్సిలర్ బాకీ విలాస్, మాజీ సర్పంచ్ కప్పల సుందరయ్య, ఇంద్రమ్మ కమిటీ మెంబర్ బాకీ సాల్ మాన్, కొనమోని నరసింహ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కామెళ్ళ మహేష్, కాంగ్రెస్ నాయకులు శివగళ్ల రాందాసు, 8వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడుఅధ్యక్షుడు తొండిపల్లి గిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బరిగెల నరసింహ, బాకీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు రగ్గులు పంపిణీ చేసిన బిజెపి నేత గుండె గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)**: నిరుపేదలు, అభాగ్యులు చలి నుండి ఉపశమనం పొందడానికి తనవంతు సాయం చేయాలనే ఉద్యేశం తో మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ప్రతీ సంవత్సరం రగ్గులు పంపిణీ చేస్తారు. అందులో భాగంగానే ఈ సారి కూడా శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు గణేష్ ముదిరాజ్ మియాపూర్ డివిజన్ పరిధిలోని బి కే ఎన్ క్లేవ్, మియాపూర్ మెట్రో స్టేషన్, రోడ్లపై నిరాశ్రయులైన నిరుపేదలకు, వృద్ధులకు, మహిళలకు, చిన్నపిల్లలకు రగ్గులు పంపిణీ చేశారు. ప్రతీ సంవత్సరం తనవంతు సాయంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టి వారికి సాయం చేయాలని నిర్వహించుకొని ఇలాంటి కార్యక్రమాలు చేస్తుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, రెడ్డమ్మ, రామకృష్ణ రెడ్డి, శ్రీను, రాము,గోపాల్ రెడ్డి, శేఖర్, రాములు, నరేష్, హరి తదితరులు పాల్గొన్నారు

# విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు ఘన నివాళులు

### అమరవీరులకు గౌరవ వందనం చేస్తున్న త్రివిధ దళాల అధికారులు

### విజయ్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సైనిక అధికారులు, సైనిక ఉద్యోగులు



**బోయిన్ పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)**:విజయ్ దివస్ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లోని మంగళవారం అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా త్రివిధ దళాల అధికారులు అమరవీరులకు గౌరవ వందనం చేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ, భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడడంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. 1971లో జరిగిన ఇండో%-%పాక్ యుద్ధంలో భారత సైన్యం సాహసోపేతమైన నిర్ణయాలతో వీరోచితంగా పోరాడి ఘన విజయాన్ని సాధించిందని కొనియాడారు. ఈ యుద్ధంలో భారత సైనికుల త్యాగాలు మరువలేనివని తెలిపారు. 1971లో ఈస్ట్ పాకిస్తాన్‌గా కొనసాగిన బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ నుంచి విముక్తి చేయడంలో భారత సైన్యం సాధించిన జనవిజయాన్ని స్మరించుకునే రోజే విజయ్ దివస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి యుద్ధ భూమిలో పాల్గొన్న మాజీ సైనిక అధికారులు, సైనిక ఉద్యోగులు పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు.

# జిహెచ్ఎంసి 67 వ వార్డు ఇమాంగూడ పేరు బదులుగా మంఖాల్ పేరు పెట్టాలి

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతిపత్రం అందజేసిన

### - మంఖల్ గ్రామ కాంగ్రెస్ బిజెపి నాయకులు



**మహేశ్వరం, డిసెంబర్ 16,(ప్రజా జ్యోతి)** జిహెచ్ఎంసి 67 వ వార్డు ఇమాంగూడ పేరు బదులుగా మంఖా ల్ పేరు పెట్టాలని కోరుతూ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కుమంఖల్ గ్రామ కాంగ్రెస్ బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. చరిత్ర కలిగిన మంఖల్ గ్రామం వేల ఎకరాల రెవెన్యూ భూమి కలిగిన గ్రామాన్ని జిహెచ్ఎంసి డివిజన్ పేరు పెట్టకపోవడం బాధా కరంగా ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే మంఖల్ గ్రామాన్ని డివిజన్ గా ప్రకటించాలని కాంగ్రెస్ బిజెపి నాయకులు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంఖల్ గ్రామాన్ని 67వ డివిజన్ గా ప్రకటించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అగ్రికల్చర్ డైరెక్ట్ శివగాళ్ల యాదయ్య, బాకీ విలాస్, 8వ వార్డు మాజీ కౌన్సిలర్, బాకీ సాల్మన్ 8వ వార్డు ఇందిరమ్మ కమ్యూటీ సభ్యుల భారీగాళ్ల నర్సింహ , మణికొండ నర్సింగ్ రాజ్, తొండిపల్లి గిరి 8వ వార్డు అధ్యక్షులు , కామొల్ల మహేష్, ఇందిరమ్మ కమ్యూటీ సభ్యులు, కప్పల కరుణాకర్ , బాకీ రాజ్ కుమార్ , శివగాళ్ల రాందాస్, కామొల్ల దేవేందర్ పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 16. (ప్రజా జ్యోతి)**: కంటోన్మెంట్ మోండా డివిజన్ పరిధిలోని కుమ్మరిగూడ కోనేరు బస్తీలో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి రామ్ చందర్ నివాసం పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే శ్రీగణేష్, అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి తక్షణమే అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం తరపున వచ్చే సహాయంతో పాటు వ్యక్తిగతంగా తన వంతుగా కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ యాదవ్, వెంకట్రాజు, దేవేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చెన్ గేష్ పూర్ సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం

## -గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

## -తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి



**తాండూరు డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం చెన్ గేష్ పూర్ గ్రామపంచాయతీకి నూతనంగ ఎన్నికైన సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ గూడెపు శ్రీనివాస్ లను తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, నీరజ దంపతులు ఘనంగా సన్మానించారు. నూతనంగా సర్పంచ్, ఉప సర్పంచ్ గా ఎన్నికైన అనంతరం తాండూర్ పట్టణంలోని మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశామని చెప్పారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ గూడెపు శ్రీనివాసులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్ గేష్ పూర్, కోనాపూర్ గ్రామాల ప్రజలు మీ పైన నమ్మకంతో అత్యధిక మెజారిటీతో సర్పంచ్ గా, ఉప సర్పంచ్ గా గెలిపించారని గుర్తు చేశారు. అదే నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మీ పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు ఉన్నారు.

# రాకొండలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిపై కత్తితో దాడి



**పరిగి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా దోమ మండలం రాకొండ గ్రామంలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి అర్జున్‌పై గుర్తుతెలియని వ్యక్తి కత్తితో దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల ప్రకారం, సోమవారం అర్ధరాత్రి అర్జున్‌పై ముసుగులో వున్న వ్యక్తి ఒక్కసారిగా దాడి చేసి పరారయ్యాడు. ఈ ఘటనలో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. దాడి అనంతరం అక్కడున్న స్థానిక యువకులు అర్జున్‌ను వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించగా, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. న మాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని అర్జున్‌ను అడిగి ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు. దాడికి గల కారణాలపై విచారణ చేపట్టిన పోలీసు లు, నిందితులను గుర్తించేందుకు చర్యలు ప్రారంభించారు. ఈ ఘటనతో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితి ఏర్పడకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండి భద్రతా చర్యలు పెంచారు. ఎన్నికల సమయంలో ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సంఘ కాపరులకు క్రిస్టమస్ కానుకలు

## -తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థన కూటమి

## -క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన డిఎస్ కోట్రికా జనార్ధన్

## -క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ అంకిత్ అనురాగ్



**తాండూరు డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :-** ప్రపంచవ్యాప్తంగా ఈనెల 25న జరుగనున్న క్రిస్టమస్ పండుగ( ఏసుక్రీస్తు ప్రభువు వారి జన్మదినాన్ని పురస్కరించుకొని) తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి లే లీడర్ ఏసు దాస్, సంఘ పెద్దలు టి పాల్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధన కూటమిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డిఎస్ కోట్రిక జనార్ధన్ పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పాటలు, ప్రార్థనలు జరిగాయి. మంగళవారం రోజు తాండూరు పట్టణంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చి పరిధిలో సేవలందిస్తున్న పాస్టర్ల కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను కానుకలుగా అందజేశారు. అనంతరం తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి లే లీడర్ ఏసుదాస్, మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువు వారి పరిచర్యలో భాగస్వాములుగా ఉండి అనేక సంఘాలలో సేవలు అందిస్తున్న దైవ సేవకులకు తన వంతుగా క్రిస్టమస్ కానుకలను అందజేయడం జరిగిందన్నారు. అలాగే సంఘ పెద్దలు టి పాల్ దైవ సేవకుల కుటుంబ సభ్యులకు బ్లాంకెట్స్ ను కానుకలుగా అందజేశారని చెప్పారు. దేవుని పరిచర్యలో అంచలంచలుగా ఎదగాలని ఏసు క్రీస్తు ప్రభువు వారికి ప్రత్యేక ప్రార్థన చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం డిఎస్ జనార్దన్, క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ అంకిత్ అనురాగ్ లు మాట్లాడుతూ ఈనెల 25న ప్రపంచవ్యాప్తంగా జరగనున్న క్రిస్టమస్ పండుగను తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి పరిధిలో ప్రశాంతవంతమైన వాతావరణంలో శాంతియుతంగా ఏసుక్రీస్తు ప్రభువు వారి జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాస్టర్ల కుటుంబ సభ్యులకు క్రిస్టమస్ కానుకలను అందజేసిన లే లీడర్ ఏసుదాసు, సంఘ పెద్దలు టి పాల్ ను అభినందించారు. అలాగే తాండూరు డిస్టిక్ పరిధిలోని క్రైస్తవులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ క్రిస్టియన్ మైనారిటీ నియోజకవర్గ చైర్మన్ అంకిత్ అనురాగ్, ధైవ సేవకులు రెవ అబ్రహం,రెవ, పి భాస్కర్, రెవ సమృద్ధి, ప్రతాప్ సింగ్,అశోక్ రాజ్, వివిధ సంఘాలకు చెందిన పాస్టర్లు, విశ్రాంత ఉద్యోగులు, సంఘ పెద్దలు,మహిళలు, యవనస్తులు, పాల్గొన్నారు.

# ఫేస్-3 ఎన్నికలలో భాగంగా డీఆర్‌సీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 16( ప్రజా జ్యోతి):** ఫేస్-3 ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, మంగళవారం జిల్లాలోని పలు డీఆర్‌సీ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పకడ్బందీ ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను సమీక్షించే లక్ష్యంతో ఈ పర్యటన చేపట్టారు. ముఖ్యంగా కుల్కచర్ల, దోమ, పరిగి పోలీస్ స్టేషన్ల పరిధిలోని డీఆర్‌సీ కేంద్రాలలో ఎస్పీ పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా ఎన్నికల నిర్వహణ అధికారులు పోలీస్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. బ్యాలెట్ బాక్సుల పంపిణీ, తరలింపు తో పాటు తిరిగి భద్రపరిచే ప్రక్రియలపై ఎస్పీ ప్రత్యేక దృష్టిసారించారు. ఈ కీలక ప్రక్రియలన్నీ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, పటిష్టమైన భద్రత మధ్య జరిగేలా చూడాలని పోలీస్ అధికారులకు మరియు ఇతర ఎన్నికల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రవాణా మార్గాలలో బందోబస్తు, కేంద్రాలలో పటిష్టమైన పోలీస్ పహారా మరియు ఎన్నికల సామాగ్రి భద్రతపై నిఘా ఏర్పాటుపై పోలీస్ అధికారులతో చర్చించి తగిన సూచనలు అందించారు.



# పాస్టర్ల కుటుంబాలకు క్రిస్టమస్ కానుకలు

## -మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధన కూటమి

## -క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన డిఎస్ కోట్రికా జనార్ధన్



**తాండూరు డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :-** ఈనెల 25న జరుగనున్న క్రిస్టమస్ పండుగ( ఏసుక్రీస్తు ప్రభువు వారి జన్మదినాన్ని పురస్కరించుకొని) తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి లే లీడర్ ఏసు దాస్, సంఘ పెద్దలు టి పాల్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధన కూటమిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డిఎస్ కోట్రిక జనార్ధన్ పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పాటలు, ప్రార్థనలు జరిగాయి. మంగళవారం రోజు తాండూరు పట్టణంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చి పరిధిలో సేవలందిస్తున్న పాస్టర్ల కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను కానుకలుగా అందజేశారు. అనంతరం తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి లే లీడర్ ఏసుదాస్, మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువు వారి పరిచర్యలో భాగస్వాములుగా ఉండి అనేక సంఘాలలో సేవలు అందిస్తున్న దైవ సేవకులకు తన వంతుగా క్రిస్టమస్ కానుకలను అందజేయడం జరిగిందన్నారు. అలాగే సంఘ పెద్దలు టి పాల్ దైవ సేవకుల కుటుంబ సభ్యులకు బ్లాంకెట్స్ ను కానుకలుగా అందజేశారని చెప్పారు. దేవుని పరిచర్యలో అంచలంచలుగా ఎదగాలని ఏసు క్రీస్తు ప్రభువు వారికి ప్రత్యేక ప్రార్ధన చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం డిఎస్ మాట్లాడుతూ ఈనెల 25న జరగనున్న క్రిస్టమస్ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో శాంతియుతంగా ఏసుక్రీస్తు ప్రభువు వారి జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాస్టర్ల కుటుంబ సభ్యులకు క్రిస్టమస్ కానుకలను అందజేసిన లే లీడర్ ఏసుదాసు, సంఘ పెద్దలు టి పాల్ ను అభినందించారు. అలాగే తాండూరు డిస్టిక్ పరిధిలోని క్రైస్తవులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధైవ సేవకులు రెవ అబ్రహం,రెవ, పి భాస్కర్, రెవ సమృద్ధి, ప్రతాప్ సింగ్,అశోక్ రాజ్, వివిధ సంఘాలకు చెందిన పాస్టర్లు, విశ్రాంత ఉద్యోగులు, సంఘ పెద్దలు,మహిళలు, యవనస్తులు, పాల్గొన్నారు.